విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

బాలేపల్లి, బోడ గెలుపు - అభివృద్ధికి మలుపు

సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

విశాలాంధ్ర - రాజమండ్రి : దేశంలో ప్రజాస్వామ్యం లౌకికవాదం అనేవి కనుమరుగై పోతున్నాయని రోజురోజుకు నియంతృత్వం పెరిగి పోతున్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు.

గురువారం ఉదయం సిటీ మేదార పేట , కొత్తపేట , జాంపేట మర్కట్ , రూరల్ నవభారత్ నగర్ రైల్వే స్టేషన్ ఎదురుగా ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మతతత్వ బిజెపి మనుషుల మధ్య విభజన తీసుకొస్తున్నదన్నారు. మైనారిటీలు, దళితులు,వెనుకబడిన వర్గాల వారికి భద్రత ఉండాలన్నా, దేశం అభివృద్ధి జరగాలన్నా రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే ఇండియా కూటమి అభ్యర్థులు కాంగ్రెస్ సిటీ ఎమ్మెల్యే బోడ వెంకట్ , రూరల్ ఎమ్మెల్యే బాలేపల్లి మురళీధర్ లకు హస్తం గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి. కొండలరావు, కార్యవర్గ సభ్యులు కె. శ్రీనువాస్, ఎం. సాగర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం ఎంపీ స్థానానికి 21 మంది నామినేషన్లు

విశాలాంధ్ర - అమలాపురం : సాధారణ ఎన్నికలు-2024 ఎన్నికల నిర్వహణకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ చివరి రోజు అయిన గురువారం 07-అమలాపురం (ఎస్సి)పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి 7 మంది అభ్యర్థులు 15 సెట్ల నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అమలాపురం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హిమాన్షు శుక్లాకి సమర్పించారు. అమలాపురం పార్లమెంట్ సభ్యుని స్థానానికి మొత్తం 21 మంది అభ్యర్థులు 35 సెట్ల నామ పత్రాలను సమర్పించి ఉన్నారు. నామినేషన్ల స్వీకరణ చివరి రోజైన గురువారం స్వతంత్ర అభ్యర్థిగా మధుసూదనరావు ఒక సెట్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున మత్తా కృష్ణ ఒక సెట్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాపాక వెంకట్ రామ్ ఒక సెట్, కూటమి తెలుగుదేశం తరఫున సునీల్ రాజు నక్కా ఒక సెట్, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున పాతూరి రమేష్ ఒక సెట్ స్వతంత్ర అభ్యర్థిగా కొండేటి ప్రభాకర్ ఒక సెట్టు, మరొక స్వతంత్ర అభ్యర్థిగా వడ్డీ లలిత కుమార్ ఒక సెట్ నామ పత్రాలను రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హి మాన్షు శుక్లాకి సమర్పించారు.

ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర - కాకినాడ/పెద్దాపురం : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై మరింత అప్రమత్తత అవసరమని పెద్దాపురం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాజేష్ జోగ్ పాల్ అన్నారు.

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఆఖరి రోజు గురువారం పెద్దాపురం నియోజకవర్గ నామినేషన్ కేంద్రం ప్రక్రియను ఆయన ఆర్డీ జేవీఎస్ రామారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జోగ్ పాల్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను సజావుగా, పకడ్బందీగా అమలు చెయ్యాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ప్రశాంత వాతవరణంలో ఎన్నికల ప్రక్రియ జరిగే విధంగా అధికారులు దృష్టి సారించాలన్నారు. అనంతరం నామినేషన్ కేంద్ర వద్ద జరుగుతున్న వెబ్ కాస్టింగ్, నామినేషన్ల ప్రక్రియ, తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. తొలుత నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ తీరుపై ఆర్డీ జేవీఎస్ రామారావును అడిగితెలుసుకున్నారు. ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని పరిశీలకులు రాజేష్ జోగ్ పాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సుబ్రహ్మణ్యం, డిఎస్పీ లతాకుమారి. తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, డీటీ భానుకుమార్, పద్మజ తదితరులున్నారు.

రికార్డు స్థాయిలో పొగాకు ధర

విశాలాంధ్ర-దేవరపల్లి : రికార్డు స్థాయిలో ఎస్ఎల్ఎస్ పొగాకు ధర కిలో 303 భారతదేశంలోనే పొగాకు చరిత్రలో అత్యధిక ధర పొగాకు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎస్ ఎల్ ఎస్ పొగాకుకు రికార్డు స్థాయిలో ధర పలికింది. ఇప్పటివరకు భారతదేశంలో పొగాకు చరిత్రలో ఈ ధర పలకటంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

భారతదేశంలో ఎస్ ఎల్ ఎస్ ఎస్ ఎల్ ఎస్ బి ఎస్ కర్నాటక పొగాకు ఉన్న ఈ సీజన్లో ఉత్తరాంధ్ర తేలిక నెలలో పండించే పొగాకుకు మంచి ధర పలికింది. ఈ ధర భవిష్యత్తులో పెరిగే అవకాశం ఉందని పొగాకు వ్యాపార నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో పొగాకు ధర ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు కొంత నిరాశ పడ్డారు. గత సంవత్సరం నుండి రైతులలో ఆశలు పెరుగుతున్నాయి. గత సంవత్సరం దిగుబడి ఉండి పొగాకు ధర కూడా బాగా ఉండటంతో రైతులు కొంత లాభంలో పడ్డారు. ఈ సంవత్సరం జనవరిలో వచ్చిన వర్షం వలన దిగుబడి గణనీయంగా తగ్గింది. ఎకరానికి 7 నుండి 9 క్వింటాళ్ల వరకు మాత్రమే దిగుబడి ఉంది. దిగుబడి తగ్గిన ధర కొంత ఆశాజనకంగా ఉండటంతో రైతులు నష్టాల నుండి బయట పడతారని రైతులు పేర్కొంటున్నారు. గురువారంనాడు దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో కిలో 303 రేటు పలికింది . ఈ సందర్భంగా దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో వేలం కేంద్ర అధికారి జి ఎల్ కే ప్రసాద్ ఎస్ జీవో రామస్మిత మాట్లాడుతూ దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో ఇప్పటి వరకు నాలుగు లక్షల 99 వేల 627 కిలోల పొగాకు అమ్మకం జరిగిందని తెలిపారు. దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం రైతు సంఘం అధ్యక్షుడు కరటూరి శ్రీనివాసు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతులు చూస్తున్న పొగాకు ధర ఈరోజు కిలో303 రూపాయలు రేటు పలకటం రైతుల్లో ఆశలు చిగురుస్తున్నాయని అన్నారు.

ఏలేశ్వరం శ్రీ విద్యాలో విజయోత్సవ సభ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఏలేశ్వరం శ్రీ విద్య విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచిన నేపథ్యంలో గురువారం పాఠశాల ఆవరణలో విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు జి.

తులసీ ప్రియ 587/600, ఎ. లోకేష్ 581/600, కె. సాహితి 573/600లతోపాటు 500 మార్కులు దాటిన 31 మంది విద్యార్థులను పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టీవీ నాయుడు మాట్లాడుతూ ఏజెన్సీ ముఖద్వారం ఏలేశ్వరంలో గత 22 సంవత్సరాలుగా నామమాత్రపు ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ప్రిన్సిపాల్ ఇ.దమయంతి మాట్లాడుతూ తమ పాఠశాల నుండి 31 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించగా అందులో 14 మంది 550 మార్కులు దాటి సాధించడం గర్వకారణమని అన్నారు. హెచ్ఎం జి శ్రీకాంత్ మాట్లాడుతూ 46 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా అందరూ మొదటి తరగతిలో పాస్ అవ్వడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవలే ధ్యేయం

విశాలాంధ్ర-దేవరపల్లి: గ్రామీణ ప్రాంతాలలో రోగులకు ఉచిత వైద్య సర్వీసులు అందించడమే ప్రధాన ధ్యేయం అని దేవరపల్లిలో డాక్టర్ సుమంత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర కె. సుమంత్ వెల్లడించారు. సుమంత్ హాస్పిటల్ ఆవరణలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ దేవరపల్లి మండలంలోనే కాక ఇతర ప్రాంతాలను

గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే రోగులకు తమ ఆసుపత్రి ఆవరణలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు .తాను జన్మించినది దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామం అని దుద్దుకూరు రెండు కిలోమీటర్లు గల మండల కేంద్రంలో దేవరపల్లిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశానని తెలిపారు. డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ రఘువీరా బలబద్ర వైద్య సేవలు అందించారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు

విశాలాంధ్ర - రాజానగరం : మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు కే.బాల సుబ్రమణ్యం అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరం ఎంపిడివో కార్యాలయం ప్రాంగణంలోని ఆర్వో కార్యాలయానికి గురువారం ఆకస్మికంగా విచ్చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు కే.బాల సుబ్రమణ్యం తొలుత ఎన్నికల వ్యయ రికార్డులను పరిశీలించారు. ఆర్వో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడుతూ మహిళలు అధికంగా ఉండే పోలింగ్ బూత్,ప్రత్యేక

అవసరాలు కలిగిన వ్యక్తులు ఎక్కువగా ఉండే పోలింగ్ బూత్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వికలాంగు లకు ట్రై సైకిలు సిద్ధం చేయాలని సూచించారు. రాజమండ్రి పార్లమెంటు పరిధిలోని రాజానగరం అసెంబ్లీ,అనపర్తి అసెంబ్లీ,రాజమండ్రి సిటి అసెంబ్లీ, రాజమండ్రి రూరల్ అసెంబ్లీ పరిధిలో ఎమైన సమస్యలు ఉంటే ఉదయం నుండి సాయంత్రం 5 గంటలు లోపు తమని సంప్రదించాలని కోరారు. తమను ఎవరైనా సంప్రదించాలంటే 8977935105 నంబర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ ఆర్వో ఎ.చైత్ర వర్షిణి,ఎంపీడీవో జి.ఎ.కె.ఎన్.వి జ్యోతిర్మయి,రాజానగరం,సీతానగరం, కోరుకొండ మండలాల తహశీల్దార్లు షేక్ అబ్దుల్ రెహమాన్, బి.నెల్సన్ పాల్ బాబు, రాజ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధికే కృష్ణా జలాల వివాదం

విశాలాంధ్ర - అమలాపురం : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు సార్వత్రిక ఎన్నికల్లో లబ్ది కొరకు కేసిఆర్ కృష్ణా నదీజలాల పై నిప్పులు రాజేసే వ్యాఖ్యలను తెలుగు ప్రజలు ముక్త కంఠంతో ఖండించాలని సిపిఐ రైతు స్ట్రగుల్ కమిటీ జిల్లా కన్వీనరు కె. సత్తి బాబు పిలుపు నిచ్చారు. నదీ జలాలు పై బచావత్ తీర్మానాన్ని కేంద్రం తిరగ తోడదాన్ని

తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రంలో రైతు సంఘాలు, వామపక్షాలతో గొంతు కలిపి ప్రతి పక్ష పార్టీలు నిరసనలు తెలిపాయి. తెలంగాణ శాసన సభకు ఎన్నికలు జరుగు తున్న తరుణంలో రెండు తెలుగు రాష్ట్రాల పోలీసులు నాగార్జున సాగర్ ప్రోజెక్ట్ పైన పోలీసులు మోహరింపులు హై డ్రామా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనించారని, ఇప్పుడు తిరిగి కృష్ణా జలాలు పై నిప్పులు రాజేసి పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నాన్ని తెలంగాణ ప్రజలు త్రిప్పి కొట్టాలని సత్తిబాబు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గతంలో కేసీఆర్ కుటుంబం సభ్యులు తెలంగాణ మంత్రులు మాట్లాడుతూ తెలంగాణలో ఒక ఎకరం భూమి అమ్మితే ఆంధ్రప్రదేశ్లో 10 ఎకరాలు కొనుగోలు చేయవచ్చును రెండు రాష్ట్రాల ఆర్థిక పరిపుష్టి వ్యత్యాసం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక దివాళ చెందిందని చెప్పారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రులు సమావేశాలు జరిపారు. కౌగిలించుకుని స్వీట్లు తినిపించుకొని 5 సంవత్సరాలు సుదీర్ఘ కాలం లెక్కలు తేలకుండా అనుమతి లేకుండా కొత్త ప్రాజెక్టులు నిర్మాణం ఎట్ల చేబట్టి నిర్మించిన కేసీఆర్. ఆంధ్ర వారు దొడ్డి దారిన నీళ్ళు తీసుకొని పోతుంటే తెలంగాణ ఇరిగేషన్ మంత్రి నిద్రపోతున్నాడా అని ప్రశ్నిస్తారు. ఇప్పుడు తిరిగి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తారు. రావాలని కోరుకుంటున్నారు. అంటే 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇద్దరు ఆంధ్ర ముఖ్యమంత్రులతో నదీజలాలు బచావత్ ట్రిబ్యునల్ తీర్మానం అమలు కోరలేదన్నారు.

పవన్ కళ్యాణ్ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కాజులూరు : రామచంద్రపురం మండలం ద్రాక్షారామం బోస్ విగ్రహం సెంటర్లో, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఏడు గంటలకు భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్, రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ హిరీ బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. రామచంద్రపురం నుండి ద్రాక్షరామం వరకు పవన్ కళ్యాణ్ వెంట భారీ ర్యాలీగా వెళ్లే ప్రతి ఒక్కరు, క్రమశిక్షణతో ర్యాలీలో పాల్గొనాలని, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల ఉమ్మడి రామచంద్రపురం అసెంబ్లీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ని బలపరుస్తూ జరిగే ఈ బహిరంగ సభకు జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలన్నారు.

అంగరంగ వైభవంగా శివకుమార్ నామినేషన్

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : భారత చైతన్య యువజన పార్టీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా గొంప శివకుమార్ యాదవ్ గురువారం ఆఖరి రోజున నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట సి రాయవరం మాజీ సర్పంచ్ దేవర శ్రీను, ప్రత్తిపాడు

నియోజవర్గ బిసివై నాయకులు, కార్యకర్తలు కలిసి తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎన్నికల అధికారి ఏ శ్రీనివాసరావుకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ముందుగా గొంప శివకుమార్ యాదవ్ స్వగ్రామం అయిన లింగంపర్తి నుండి ర్యాలీగా బయలుదేరి యర్రవరం మీదుగా ప్రత్తిపాడు చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ ఏర్పడి నుంచి కుటుంబ పాలన, నియంత పాలనతో ఇసుకపోయి ఉన్న నియోజకవర్గ ప్రజలకు విముక్తి చేకూర్చాలని అందుచేత నాకు గొప్ప అవకాశం వచ్చిందన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కుండల శ్రీను, సానుబోయిన కుశరాజు, పోతురాజు శ్రీను, మద్దిన రమణ బీసీవై పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా

విశాలాంధ్ర -కొవ్వూరు : రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఏపీ బీజేపీ చీఫ్, రాజమహేంద్రవరం కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం లోని కొవ్వూరు, తాళ్లపూడి మండలాల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావును కలిసి

పురందేశ్వరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. వాడవాడలా తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసే అభివృద్ధిని ప్రజలకు వివరించారు.. ఈ సందర్భంగా పురందేశ్వరి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గ సమస్యలను కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి సమస్యలు తీరేలాగా పనిచేస్తామని పురందేశ్వరి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఎన్డీఏ కూటమిని గెలిపించడం ద్వారా మంచి పరిపాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పెండ్యాల అచ్చిబాబు, ద్వి కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంటమట రామకృష్ణ, అల్లూరి విక్రమాదిత్య, మున్సిపల్ మాజీ చైర్మన్ సురపని చిన్ని, బిజెపి రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు పరిమి రాధ, పలువురు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీలోకి మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - ముమ్మిడివరం : కమిని గ్రామ మాజీ సర్పంచ్ గెద్దం శేఖరం ముమ్మిడివరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ, నాయకులు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

జగన్ పాలనలో విసిగిపోయిన ప్రజలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఐదేళ్ల జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడి పాలన కోసం ఎదురు చూస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ , జనసేన, బీజేపీ కూటమి

ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్ఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ అన్నారు. స్థానిక 38వ డివిజన్లో బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వర రావు పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, కమలం గుర్తుపై ఓట్లు వేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలిపించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో దేవిన సోమశేఖర్, చిట్టాబత్తిన గాంధీ, నిమిషకవి వెంకటేష్, రమణమూర్తి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వంలో పెద్ద పీట

విశాలాంధ్ర - సీతానగరం: అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వంలో పెద్ద పీట వేస్తామని జనసేన నాయకుడు తోట పవన్ కుమార్ అన్నారు. మండలంలోని జాలిమూడి గ్రామంలో కూటమి పార్టీ

నాయకులు రాజానగరం నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గెలుపు కోసం ప్రచారం చేశారు. దీనిలో భాజపా కన్వీనర్ నిరుకొండ వీరన్న చౌదరి, జనసేన సీనియర్ నాయకుడు తోట పవన్ కుమార్, టీడీపీ నాయకులు చుట్టూరి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ కోసం కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి తరపున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మలేరియాను తరిమికొడదాం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : పట్టణంలో దోమల నిర్మూలన ద్వారా మలేరియా వ్యాధి ప్రబలకుండా తరిమికొడదామని ఏలేశ్వరం కమిషనర్ కె. శివప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవంను

పురస్కరించుకుని స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నుండి బాలాజీ చౌక్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సిబ్బందితో పాటు ప్రజల్లో కూడా మలేరియా పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ కే రవికుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ జి ఆనంద్, గ్రామ, వార్డు కార్యదర్శిలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాలలో తిరుమల ప్రభంజనం

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్ఠాత్మక జేఈఈ మెయిన్స్ పరీక్షలో రాజమహేంద్రవరం లోని తమ తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించినట్లు తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. వివిధ కేటగిరీలలో జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు యు. సుధీర్ 34వ ర్యాంకు, యం.జి. వెంకట మహేష్ 37వ ర్యాంకు, కె.జె. వెంకట సాయి 57వ ర్యాంకు, ఆర్. పవిత్ర 90వ ర్యాంకు, యం. చరణ్ శ్రీతేజ 118వ ర్యాంకు, జి. వంశీకృష్ణ 123వ ర్యాంకు, పి. దినేష్ 141వ ర్యాంకు, యం. వినేష్ కుమార్ 145వ ర్యాంకు, యం.ఆర్.యస్.వి.యస్. శ్రీమణికంఠ 149వ ర్యాంకు, జి. ఎస్. దుర్గసాయి 168వ ర్యాంకు సాధించడంతో పాటుగా 210,217, 221,223,225,238,253,255,261,265,277,288,291 ర్యాంకులు సాధించారని, 1000 లోపు 58 మంది, 5000 లోపు 254 మంది, 10000 లోపు 417 మంది, 20000 లోపు 654 మంది ర్యాంకులు సాధించారని, కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 1358 మంది అడ్వాన్స్ పరీక్షకు అర్హత పొంది 92శాతం సక్సెస్ రేటు సాధించారని ఆయన తెలియజేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరక్టర్ జి. సతీష్బాబు, ప్రిన్సిపల్ వి. శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు

మేనిఫెస్టోలో పథకాలన్నీ అమలు చేస్తాం

విశాలాంధ్ర-కొవ్వూరు : కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలియజేసిన పథకాలన్నీ పేద, మధ్య తరగతి వారికి ఉపయోగపడతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ

అధ్యక్షురాలు, కొవ్వూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణకుమారి అన్నారు. గురువారం ఈమె స్థానిక ఇందిరమ్మ కాలనీలో జరిగిన ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పార్టీ విజయం సాధిస్తుందన్న విషయం ఇప్పటికే ప్రజలకు అర్థమైందని, కాంగ్రెస్ మాత్రమే చెప్పింది చేస్తుందని ప్రజలు నమ్ముతున్నా రని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంధం బాబ్జి, పిసిసి సభ్యులు గద్దం సాయిబాబా, జిల్లా ఉపాధ్యక్షులు కొనిదెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా నల్లమిల్లి నామినేషన్

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి బిజెపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తమ స్వగ్రామం రామవరం నుండి ఎంపీ అభ్యర్థి పురంధరేశ్వరి భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావుతో కలిసి

భారీ ర్యాలీగా బయలుదేరి స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆర్వో ఎం. మాధురి కి మూడు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. బిజెపి డమ్మీ అభ్యర్థిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి మహాలక్ష్మి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎం. మాధురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి,టిడిపి,జనసేన నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

డి రావులపాలెంలో విశ్వరూప్ ప్రచారం

విశాలాంధ్ర - అల్లవరం : అల్లవరం మండలం డి రావుల పాలెం పంచాయతీ గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పినిపే విశ్వరూప్ ఓటర్లను అభ్యర్థించారు.

అమలాపురం నియోజకవర్గ రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, అమలాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కుంచే రమణరావు, ఎంపీపీ ఇళ్ల శేషారావు, కోనుకు బాపూజీ, టి. ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆఖరి రోజు 10 నామినేషన్లు

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట అసెంబ్లీ స్థానానికి ఆఖరి రోజు 10 నామినేషన్లు దాఖలైనట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. గురువారంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో అఖరి రోజు బొడ్డేటి అప్పారావు ఒక నామినేషన్, వైసిపి తరుపున తోట నరసింహం రెండు సెట్లు నామినేషన్లు, తోట వాణి

ఒక సెట్ నామినేషన్ను అమె తరుపున ఒమ్మి రఘురామ్ దాఖలు చేశారన్నారు. పాతంశెట్టి శ్రీదేవి, దొమ్మేటి కుసులన్న, కల్దారి రాణి స్వతంత్ర అభ్యర్థులుగా ఒకొక్క సెట్ నామినేషన్లు వేశారన్నారు. పిరమిడ్ పార్టీ ఇండియా తరుపున చిట్టూరి నాగలక్ష్మి, జై భీమ్ భారత్ పార్టీ తరుఫున వల్లూరి సత్యనందం, తెలుగుదేశం పార్టీ తరుపున జ్యోతుల నెహ్రూ ఒకొక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. ఆఖరి రోజు 9 మంది అభ్యర్థులకు 10 నామినేషన్లు వేసినట్లు అర్ఓ చెప్పారు.

స్వతంత్ర అభ్యర్థిగా ఆదిమూలం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : పిఠాపురం నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా యు కొత్తపల్లి మండలానికి చెందిన పాత్రికేయుడు ఆదిమూలం గంగాధర్(గంగు బాయి) గురువారం పిఠాపురం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం గంగ

విలేకరులతో మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఒక విలేఖరిగా ప్రతి గ్రామంలోనూ తిరిగానని, మూడు మండలాల్లో ఉన్న సమస్యలు తనకు తెలుసని తెలిపారు. ప్రస్తుతం ఉన్న నాయకులు ఒకరి మీద ఒకరు విమర్శించుకోవడానికే వారి సమయం కేటాయిస్తున్నారని, ప్రజా సమస్యలపై వారు పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు గంగ తెలిపారు. నియోజకవర్గంలో తాను లోకల్ వ్యక్తినని ప్రతి సమస్య అవగాహన ఉన్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే పిఠాపురం నడిబొడ్డులో స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని, విద్య వైద్యంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు చేస్తానని అన్నారు. ఆయన తొలుత కొత్తపల్లిలో వివిధ దేవాలయాల్లో పూజల అనంతరం, కొండే వరం మీదుగా, వివిధ బైకులు, వాహనాలపై ర్యాలీగా భారీ స్థాయిలో జనంతో పిఠాపురం చేరుకుని అక్కడ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నామినేషన్కు బయలుదేరారు.

కోలాహలంగా కొండేటి చిట్టిబాబు నామినేషన్

విశాలాంధ్ర - మామిడికుదురు : పి గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైసీపీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నగరం గ్రామంలో తన నివాసం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ప్రచార రథంపై కాంగ్రెస్ పార్టీ



అమలాపురం పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్తో కలసి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. దారిపొడవునా కొండేటి ఫాలోవర్స్ ఆధ్వర్యంలో యువత, అభిమానులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలివచ్చి కొండేటికి మద్దతు పలికారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పి గన్నవరం నియోజక వర్గ అభ్యర్థిగా తన ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కొండేటి కోరారు. నియోజక వర్గంలో ఇప్పటి వరకు తాను చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తనకి మరొక అవకాశం కల్పించాలని కోరారు. ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకొంటుందని కొండేటి చిట్టిబాబు అన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా రుద్రరాజు నామినేషన్

విశాలాంధ్ర-దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మార్టిన్ లూథరన్ రాజమహేంద్రవరం లోక్సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గిడుగు రుద్రరాజులు నామి నేషన్ వేయటానికి గోపాలపురం తరలి వెళ్లారు.

దేవరపల్లి లో నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గిడుగు రుద్రరాజు మార్టిన్ లూథరన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ మత బోధకుడు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం లోక్సభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గిడుగు రుద్ధరాజు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి జ్యేష్ఠ సతీష్ బాబు, పిసిసి కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కాకర్ల శ్రీ హరిబాబు, దేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెలగా రామకృష్ణ, గోపాలపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టపర్తి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకుడి మాటలు విని కార్యకర్తలు మోసపోవద్దు

విశాలాంధ్ర - కైకలూరు : ధైర్యాన్ని కోల్పోవద్దు, ప్రలోభాలకు లొంగవద్దు, మీకు అండగ ఉంటూ నేను అందు బాటులో ఉంటానని, కైకలూరులో మన ప్రతిపక్ష నాయకుడు ఎప్పుడు ఎక్కడ ఉంటాడో తెలియదని, అటువంటి మోసగాడి మాటలు విని మోసపోవద్దని శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ అన్నారు.కైకలూరు లోని సీతారామ ఫంక్షన్ హాల్లో జరిగిన కైకలూరు మండల స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా కైకలూరు శాసన సభ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, నాయకులు బివి రావు నాయకులతో కలసి పాల్గొన్నారు. మండల ఎంపీపీ అడవి వెంకట కృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి పేదవానికి సంక్షేమ పాలన అందిస్తున్నారని, కానీ జగన్ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక మాయ మాటలు చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, మండల నాయకులు,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర-ఏలూరు: బాలాజీ నగర్ శ్రీచైతన్య స్కూల్ లో పదవ తరగతి ఫలితాల్లో టౌన్ ఫస్ట్ పి.తేజశ్రీ(595/600) సెకండ్ ఎస్ .దీపక్ (586/600) థర్డ్ ఎం.సురేంద్ర హాల్ టికెట్ నెంబర్ 2411101126 (583/600) సాధించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపల్ గారి ఆధ్వర్యంలో ఒక సన్మాన సభను ఏర్పాటు చేసి, ఇంతటి ఘన విజయం మా బ్రాంచి నుంచి సాధించినందుకు మాకు చాలా గర్వంగా ఉందని, ఈ విజయం సాధించినందుకు ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఎ.జి. ఎం.పార్థసారధి, ఆర్.ఐ ఉదయ భాస్కర్, ప్రిన్సిపల్ మంత్రి సత్యనారాయణ, డీన్ సుధాకర్ విద్యార్థులను ప్రశంసించారు. ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ కష్టానికి తగిన ఫలితం వస్తుంది అని అనటానికి ఇది ఒక నిదర్శనం అంటూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రముఖ వ్యాపారవేత్త మాటూరి సుధీర్ కుమారుడు మాటూరి కార్తికేయ పంచాక్షరి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 588 మార్కులు సాధించినందుకు గురువారం పట్టణంలో వినాయకుని ఆలయం వద్ద మానవతా శాఖ ఆధ్వర్యంలో పాదచారులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ తన కుమారుడు పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించినందుకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ప్రజల దాహార్తిని తీర్చడం కోసం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా శాఖా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మలేరియా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మలేరియా జ్వరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి సత్య నారాయణ పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని రామానుజపురం గ్రామంలో బయ్యనగూడెం గ్రామ లలో ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ వి.సత్యనారాయణ, డాక్టర్ ఎం. గీతారాణి మాట్లాడుతూ ప్రజల్లో మలేరియా వ్యాధి సంక్రమణ విధానం, నివారణ చర్యల గురించి అవగాహన పెంపొందించుకుని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, తద్వారా మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చని తెలిపారు. ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలని, దాంట్లో భాగంగా దోమలు పెరిగి వృద్ధి చెందే అవకాశం ఉన్నవాటిని తొలగించు కోవాలని తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి యల్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మలేరియా నిర్మూలనలో ఇంటి పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

టెన్త్‌లో అత్యుత్తమ ఉత్తీర్ణత ప్రదర్శించిన ప్రత్యేక అవసరతల పిల్లలు

విశాలాంధ్ర - పెంటపాడు : ఇటీవల విడుదల చేసిన టెన్త్ ఫలితాలలో పోస్ట్ బేసిక్ పాఠశాల, పెంటపాడు నుంచి అత్యధికంగా 15 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు హాజరుకాగా,వారిలో మేధో వైకల్యం గల 13 మంది పిల్లలు మొదటి ప్రయత్నంలోనే అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణులై తమ సత్తా చాటారు. ఒకే పాఠశాల నుంచి పిహెచ్ విభాగంలో అత్యధిక ఉత్తీర్ణతాశాతం నమోదు చేసి రాష్ట్రస్థాయిలో రికార్డు నెలకొల్పారు. ఇంత అద్భుతమైన విజయాన్ని అందించినందుకు గాను మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్, టీవీ.రామకృష్ణ ,పేరెంట్ కమిటీ చైర్మన్ సుగుణ దివ్యాంగులైన పిల్లలకు, వారికి స్క్రైబ్ రూపంలో సహాయం అందించిన తొమ్మిదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రాజేష్ మాట్లాడుతూ ఇదంతా కేవలం పాఠశాల ప్రత్యేక విద్య ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సాయి స్వరూప కృషి వల్లనే సాధ్యమైందన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: యువతి అదృశ్యం పై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ డి.దుర్గా మహేశ్వర రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బొర్రంపాలెం గ్రామానికి చెందిన యువతి ఇంటర్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి దగ్గరే ఉంటుంది. ఆమె ఎప్పటి మాదిరిగానే ఈ నెల 22వ తేదీన రాత్రి భోజనాల అనంతరం పడుకుని ఉదయం సుమారు 5 గంటల సమయం నుంచి కనిపించడం లేదు. చుట్టుపక్కల బంధువుల ఇళ్ళ వద్ద వెతికిన ఆచూకీ తెలియలేదు. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మనస్వినిని సత్కరించిన పార్థసారథి

విశాలాంధ్ర -నూజివీడు : పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించిన మనస్వినిని నూజివీడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొలుసు పార్థసారథి అభినందించారు. గురు వారం మనస్విని ఇంటికి వెళ్లిన పార్థ సారథి విద్యార్థిని మనస్విని ఆమె తల్లిదండ్రులను శాలువాతో సత్కరిం చారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందిన మనస్విని నూజివీడు ఖ్యాతిని పెంపొందించారన్నారు. ఇటువంటి విజయాల వెనక ఎంతో కృషి ఉంటుందని భవిష్యత్తులో ఉన్నత చదువులు కోసం తన వంతుగా సాయం అందించడానికి తాను సిద్ధంగా ఉంటానని సారథి పేర్కొన్నారు.

టీడీపీలో చేరిన దివ్యాంగులు

విశాలాంధ్ర-భీమవరం: పట్టణానికి చెందిన పలువురు దివ్యాంగులు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు తోట సీతారామలక్ష్మి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర టిడిపి కోశాధికారి మెంటే పార్థసారధి టిడిపి కండువాలువేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దిడ్ల సురేష్, మహిళా అధ్యక్షురాలు మరియమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బర్రె నెహ్రూ, నాయకులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, మైలబత్తుల ఐజాక్ బాబు, గంట త్రిమూర్తులు చెల్లబోయిన గోవింద్, పడమట సోమేశ్వరరావు, లంకి చిన్ని, మద్దుల రాము ,దొంగ వెంకటేశ్వరరావు, నేదునూరి గంగాధర్ తిలక్, యలమంచిలి శ్రీనివాస్, పాల రామకృష్ణ, పడమట నరసింహమూర్తి ,బంగ్రెడ్డి వెంకన్న, నక్క బాపన్న, ఐఎస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రతినిధిగా గెలిపించండి

-పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేస్తా

- పోడు భూములకు హక్కులు కల్పిస్తా

- స్వతంత్ర అభ్యర్థి మొడియం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: పోలవరం శాసనసభ నియోజకవర్గానికి తనను ప్రతినిధిగా గెలిపించి శాసనసభలో గిరిజనుల సమస్యలపై తన వాణి వినిపించే విధంగా విజయం చేకూర్చి ఆశీర్వదించాలని స్వతంత్ర అభ్యర్థి మొడియం సూర్యచంద్రరావు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో గిరిజనుల సమస్యలు ప్రత్యక్షంగా చూసి ఆవేదన చెంది పరిష్కారం కోసం గిరిజన ప్రతినిధిగా సమస్యలను పరిష్కరించాలని సంకల్పించానన్నారు. పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం మండలం మెట్టగూడెం గ్రామానికి చెందిన తాను రైతు కుటుంబంలో పుట్టి (ఎం ఎస్ సి) చదివి ప్రస్తుతం ఏలూరు జిల్లా ఎస్.టి సెల్ ఉపాధ్యక్షులుగా కొనసాగు తున్నానని తెలిపారు. తెదేపా తరఫున టికెట్టు ఆశించినప్పటికీ ఎన్.డి.ఎ కూటమిలో పొత్తులో భాగంగా జనసేన పార్టీకి సీటు కేటాయించారని తెలిపారు. మొడియం సూర్యచంద్రరావు కుటుంబం కీ.శే. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి తన తాత మొడియం లక్ష్మణరావు 1983లో పోలవరం నియోజకవర్గంలో మొట్ట మొదటి శాసనసభ్యునిగా పనిచేశారని పేర్కొన్నారు. తన తండ్రి మొడియం వెంకటేశ్వరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2000 సంవత్సరం నుండి 2006వ సంవత్సరం వరకు రెండు పర్యాయాలు రాష్ట్ర ఎస్.టి సెల్ కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. పోలవరం నియోజకవర్గంలో ఉన్న 7 మండలాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలకు అత్యవసర పరిస్థితులలో 108 వెళ్లడానికి కూడా రహదారులు లేక గిరిజన ప్రాంత ప్రజలు అనారోగ్య స్థితిలో ఉన్న ప్రజలను డోలి కట్టి భుజాలపై మోసుకుంటూ ఆసుపత్రులకు తీసుకువెళ్లే పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి గ్రామాలకు రహదారులు నిర్మించడానికి కృషి చేస్తానని గిరిజనులకు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రజలతో కలిసి వారి కష్టాలను తెలుసుకొని ముందుకు సాగుతానని నియోజకవర్గ ప్రజలంతా తనకు ఓట్లు వేసి గెలిపించాలని సూర్యచంద్రరావు కోరారు.

ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర - గణపవరం: పి.ఎం.పి అసోసియేషన్ జిల్లా పిహెచ్ సి గణపవరం మండలం పిహెచ్ సి ఆరోగ్య ఉపకేంద్రం కాశిపాడు వారి ఆధ్వర్యంలో మలేరియా నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.ఎం.పి జిల్లా అధ్యక్షులు ఏ ఆర్ కె పరమేశ్వర్లు మాట్లాడుతూ "ప్రపంచ వ్యాప్తంగా సమానత్వం కోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేద్దాం" అనే ఈ సంవత్సర నినాదాన్ని తెలియజేశారు. ఆరోగ్య సహాయకులు నామాల రాజు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమ కాటు వలన వచ్చే మలేరియా వ్యాధిని అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ సభ్యులు ఎం. శ్రీనివాసు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జాతీయ సదస్సు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం ఐక్యూ ఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్స్ పై ఈనెల 26, 27 తేదీల్లో రెండు రోజులు పాటు జాతీయ సదస్సు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి గురువారం తెలిపారు. ఈ సదస్సుకు ఆఫీసర్ ఆఫ్ స్పెషల్ డిప్యూటీ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ (ఏపీ) కామవరపుకోట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొగంటి విజయ్ బాబు, తమిళనాడు రాష్ట్రంలో ఉన్న మదర్‌థెరిస్సా ఉమెన్స్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫె సర్ డాక్టర్ రాజ్యలక్ష్మి ,డాక్టర్ ఐ. భాస్కర్ రాజు తదితరులు హాజరు అవుతారని ఈ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని ఆమె కోరారు.

అభిమానుల సందడి మధ్య కొట్టు నామినేషన్

విశాలాంధ్ర - పెంటపాడు : సంక్షేమం నిలబడాలంటే జగనన్న ఆశయాలకు అను గుణంగా మరొకసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రజలకు విన్నవించుకున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ. తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైయస్సార్సీపి అసెంబ్లీ అభ్యర్థిగా బుధవారం డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆయన ఇంటి వద్ద నుండి అభిమానుల కేరింతలు, ప్రజల సందడిల మధ్య భారీ ర్యాలీగా ఆర్డిఓ కార్యాలయం వరకు చేరుకుని నామినేషన్ పత్రాలను ఆర్డిఓ కే. చెన్నయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొట్టు విలేకరులతో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రానున్న ఎన్నికలలో జగనన్న నేతృత్వంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న, సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే చేరాలన్నా జగనన్న మళ్లీ సీఎం కావాల్సిందేనని అన్నారు. ఆయన వెంట నరసాపురం పార్లమెంట్ వైకాపా అభ్యర్థి గూడూరి ఉమాబాల, అప్సడా వైస్ చైర్మన్ వడ్డీ రఘురామనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఈలు నాని, ఏఎంసి చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, కైగాల శ్రీనివాస్, గుండుమోగుల నాగు, ముత్యాల ఆంజనేయులు, దాసరి హైమావతి, గుండుమోగుల సాంబయ్య, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అరాచక పాలనకు చమర గీతం పాడాలి

విశాలాంధ్ర-పాలకోడేరు : ఉండి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, నరసాపురం ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు గురువారం పాలకోడేరు మండలం గరగపర్రు, గొల్లలకోడేరు, మైప, మొగల్లు గ్రామాలలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గడచిన ఈ ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన సాగిందని, సైకోలా ప్రవర్తించి రాష్ట్ర అభివృద్ధి జరగకుండా అడ్డు పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే తాను వైకాపా ఎంపీగా ఉండి రాష్ట్రంలో జరిగే అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నించినందుకే తనను నాలుగు సంవత్సరాలు రాష్ట్రానికి రాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు తో పాటు ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఉండి జనసేన పరిశీలకులు జుత్తిగ నాగరాజు, తెలుగుదేశం,జనసేన ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజమండ్రి అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : గత లోక్‌సభ ఎన్నికలలో రాజమండ్రి ఎంపీగా టీడీపీ అభ్యర్థే గనుక గెలిస్తే మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరయ్యేది కాదని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. నగరంలోని 13వ వార్డు రామాలయం వీధిలో నిర్వహించిన 'శెట్టిబలిజ గౌడ సంఘీయుల ఆత్మీయ కలయిక' సమావేశం రాష్ట్ర శెట్టిబలిజ గౌడ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పాలిక శ్రీనివాస్ అధ్యక్షతన భారీ ఎత్తున జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భరత్ కు మహిళలు మంగళ హారతులు పట్టారు. నుదుటన విజయ తిలకం దిద్ది నిండు మనసుతో ఆశీర్వదించారు. పూలజల్లు కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. గజ మాలతో భరత్, పాలికను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ వార్డు పర్యటనలకు వెళుతున్నప్పుడు ప్రజలు చూపించే ఆదరణ ఎన్ని కోట్లు ఇచ్చినా కొనలేమన్నారు. రాజమండ్రిని అన్ని విధాలా అభివృద్ధి చేయడంతో పాటు రెండు మూడు సాఫ్ట్ వేర్ కంపెనీలను కూడా ఇక్కడకు వచ్చేలా చేసి నగరంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చేస్తానని ఎంపీ భరత్ చెప్పారు. ఈ సమావేశంలో మార్గాని సురేష్, రామకృష్ణ, రమణ, బాబూరావు, హరి, ముకుందరావు, రమణమ్మ, జీ దుర్గారావు, శ్రీను తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : బస్సు చక్రం ప్రగతికి చిహ్నం అనే నానుడిని నిజం చేస్తూ పలువురు ఆర్టీసీ ఉద్యోగులు అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని రాజమండ్రి డిపో డిఎం షేక్ షాబానం అన్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో నందు గురువారం జరిగిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో డిఎం మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ రాజమహేంద్రవరం డిపోలో ఉద్యోగులుగా సేవలందిస్తు, పలువురు ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికై అందిరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. డ్రైవర్ విభాగంలో ఎస్.ఎస్.రావు, డి.జి.బాబు, జే.వై.కొండలు ముగ్గురు డీజిల్ అదా చేసి(కిలో మీటర్ పర్ లీటరు) విభాగంలో ఉత్తమ ఉద్యోగులుగా నిలవగా,కండక్టర్లు విభాగంలో ఎస్.ఎస్.వాసు, ఎం.ఎం.రావు, జి. ఎల్.కుమారి, పి.ఎస్.లక్ష్మి, పి.ఎస్. కృష్ణ అనే నలుగురు ఆదర్శ కండక్టర్లు ఎర్నింగ్ పర్ కిలోమీటరు రంగంలో ఆదర్శ కండక్టర్లుగా ఎన్నికయ్యారన్నారు.గ్యారేజీ సిబ్బంది బి.ఎస్.రావు,టీ. ఎస్.పి.రావు ఉత్తమ గ్యారేజీ సిబ్బంది గా ఎన్నికయ్యారన్నారు.అనంతరం ఆదర్శ ఉద్యోగుల ప్రశంసా పత్రాలతో పాటు నగదు, బహుమతులను డిపో డిఎం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం.అజయ్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.ఈశ్వరరావు, బస్ స్టేషన్ మానేజర్ డి.త్రిమూర్తులు, ట్రాఫిక్ సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది మరియు ఆఫీసు సిబ్బంది,వివిధ శాఖల అధికారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లిలో గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం ఉధృతం చేసింది. గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు, రాజమహేంద్రవరం లోక్‌సభ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరిలకు మద్దతుగా దేవరపల్లిలో పార్టీ కార్యాలయం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు సుంకర దుర్గారావు, గన్నమని హరికృష్ణ, యాగంటి వెంకటేశ్వరరావు, యాగంటి శ్రీనివాస్, గద్దె సుబ్రహ్మణ్యం, ఉప్పులూరి రాంబాబు, కాట్రు భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : జగన్ ప్రభుత్వ విధానాలు నచ్చే టీడీపీ, జనసేన పార్టీ ల నుండి వైసిపిలో చేరికలు జరుగు తున్నాయని కొవ్వూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు పేర్కొన్నారు. గురువారం తాళ్లపూడి మండలం లోని తాడిపూడి, పోచవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తూర్పు వైపు సెంటిమెంట్ గా భావించి తాళ్ళపూడి మండలంలోని తాడిపూడి నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం లోనే కొన్నేళ్లుగా టిడిపిలో కొనసాగుతున్న సీనియర్ టీడీపీ నాయకులు నామ శ్రీరాములు కుమారుడు, టీడీపీ ప్రధాన కార్యదర్శి నామా సురేంద్ర, మరియు అతని అనుయాయులు తాళ్ళపూడి మండల టీడీపీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు అక్క బత్తుల కరుణాకర్, కొడమంచిలి వేణు, కొంతమంది కొవ్వూరు నియోజకవర్గ పరిశీలకులు రాజీవ్ కృష్ణ, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు ఆధ్వర్యంలో వైకాపా పార్టీ కండువా కప్పుకున్నారు.

నర్సరీ రైతులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : నర్సరీ రైతులకు తాము అండగా ఉంటామని మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ హామీ ఇచ్చారు. గురువారం కడియం నర్సరీ రైతులు నిర్వహించిన ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పల్ల వెంకన్న,పుల్లా ఆంజనేయులు, సత్యదేవ, యర్రపెద్ద గారి బాబ్జీ మరియు పుల్లా చంటియ్య,పల్ల వెంకన్న,పల్ల సత్తిబాబు,పుల్లా ఆంజనేయులు,పుల్లా వీర వెంకట్రావు, తదితర నర్సరీలను సందర్శించి, నర్సరీల నిర్వాహకులు,రైతులను కలుసుకుని వారి సాదక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. కడియం నర్సరీలు మన రాష్ట్రానికి హరిత నిధని అన్నారు. ఉద్యాన నైపుణ్యానికి పర్యాయపదంగా ఈ ప్రాంతం పేరొందిందన్నారు. వైవిధ్యభరితమైన వృక్షజాలంతో, శక్తివంతమైన పువ్వుల నుంచి పచ్చని పండ్ల మొక్కల వరకూ కడియం నర్సరీ వృక్షశాస్త్ర ప్రపంచంలో ఒక మైలురాయన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించి జగన్ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాదల సతీష్ చంద్రస్టాలిన్,తాడాల చక్రవర్తి,ఈలీ గోపాలం,కొత్తపల్లి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

తీరగ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తా

విశాలాంధ్ర - కాట్రేనికోన : ముమ్మిడివరం నియోజకవర్గంలోని తీరగ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా సరిపడా తాగునీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్న ప్రస్తుత తరుణంలో గెలిచిన వెంటనే తీరగ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి దాట్ల సబ్బరాజు(బుచ్చిబాబు) హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పెనుమళ్ళ, ఉప్పూడి గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, ఉమ్మడి కూటమి అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధూర్‌తో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలో అనేక తీరగ్రామాల్లో చాలా సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, గడచిన అయిదేళ్ల కాలంలో తీరగ్రామాలు చాలా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న అయిదేళ్ల కాలంలో తీరగ్రామాలకు తాగునీటి సదుపాయాన్ని సమకూర్చగలిగానని, మరిన్ని శివారు ప్రాంతాల్లో చాలా వరకు అనేక సమస్యలున్నాయని, వాటిని తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో టిడిపి నాయకులు నడింపల్లి సుబ్బరాజు, గుత్తుల సాయి, బాలు యాదవ్, నాగిడి నాగేశ్వరరావు, చెల్లి అశోక్, వెంట్రు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతులకు బ్రహ్మరథం

విశాలాంధ్ర - అనపర్తి : మండల కేంద్రం రంగంపేట లో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మరో మండల కేంద్రం బిక్కవోలు లో ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఇద్దరికీ ప్రజలు అడుగడుగునా పూలమాల,హారతులతో బ్రహ్మరథం పట్టారు.వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఓటర్లకు వివరించి ఫ్యాన్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని సూర్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మి కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్‌గా నులుకుర్తి

విశాలాంధ్ర - కాకినాడ : టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎలక్షన్ కో ఆర్డినేటర్‌గా నులుకుర్తి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఎలక్షన్ కో ఆర్డినేటర్లను నియమిస్తూ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నులుకుర్తి వెంకటేశ్వరరావును కాకినాడ రూరల్ ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, కాకినాడ రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ (బాబి), కాకినాడ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, సీనియర్ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తదితర జిల్లా, కాకినాడ రూరల్ నాయకులు కలిసి అభినందించారు. గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర బీసీ సెల్ చైర్మన్‌గా, పీసీసీ జనరల్ సెక్రెటరీగా, ఏఐసీసీ మెంబెర్‌గా పనిచేసిన అనుభవం ఉంది.

డాక్టర్ పినిపే శ్రీకాంత్ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణం 13వ వార్డులో అమలాపురం నియోజకవర్గం వైసీపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పినిపే విశ్వరూప్ కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసానీ బుల్లి నానీ, ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పి గన్నవరం నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకుడు చెల్లుబోయినా శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు గోవ్వల రాజేష్, నాగరపు వెంకటేశ్వరరావు, వాసర్ల సుబ్బారావు, షేక్ అబ్దుల్ ఖాదర్, కుడిపూడి భరత భూషణ్, కముజు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నాన్న స్ఫూర్తితో అభివృద్ధి చేస్తా -గంటి హరీష్

విశాలాంధ్ర - కాట్రేనికోన : కోనసీమ ప్రాంత అభివృద్ధికి కీ.శే. బాలయోగి చేసిక కృషి అనిర్వచనీయమని, ఆయన తనయునిగా ఆయన సంకల్పంతో కోనసీమ అభి వృద్ధికి తనవంతు పాటుపడ తానని అమలాపురం పార్లమెంటు ఉమ్మడి కూటమి అభ్యర్థి గంటి హరీష్ మాధూర్ అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజుతో కలిసి ముమ్మిడివరం నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతానన్నారు. తీరగ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి ఇరువురం ఒకే తాటిపై నిలిచి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళతామన్నారు. గురువారం కాట్రేనికోన మండలంలో మండలంలో జరిగిన టిడిపి ఎన్నికల ప్రచారంలో హరీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేనాని బహిరంగ సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కరప : ఈనెల 27న కాకినాడ ఇంద్రపాలెంలో జరుగు వారాహి బహిరంగ సభను జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. కరప మండలం కూరాడ గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని ఎన్డీఏ కూటమి సభ్యులతో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ కూటమి అభ్యర్థి పంతం నానాజీ కుమారుడు సందీప్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడితూ జగన్ వస్తే మన భూములు ఉండవని ప్రజల నెత్తిన శఠగోపం పెడతాడని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును సీఎంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

45 మంది విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీ

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో బిఏ, బీకాం, బీఎస్సీ గ్రూపుల్లో గ్రూపుకు 15 మంది చొప్పున మొదటగా చేరబోయే మొత్తం 45 మంది విద్యార్థులకు మొదటి సంవత్సరానికి సంబంధించిన పూర్తి ఫీజును తమ కమిటీ చెల్లిస్తుందని గురువారం ఆలమూరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. 2024-25 సంవత్సరాలకు సంబంధించిన కళాశాల ప్రచార పత్రాలను గురువారం ఆవిష్కరించారు. గుణ్ణం వీర్రాజు కళాశాల అభివృద్ధికి 50 వేల విరాళాన్ని అందించారు. ప్రచార పత్రాల ముద్రణ భారం వహించిన అడ్వకేట్ ఎస్కే షరీఫ్‌ను కళాశాల అభివృద్ధి కమిటీ వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో గారపాటి త్రిమూర్తులు, ప్రిన్సిపల్ డాక్టర్ వి. నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

- ఆఖరి రోజు అత్యధికంగా 11 నామినేషన్లు

- మొత్తం 32 నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర - రాజానగరం : సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకు అభ్యర్థులు వేసే నామినేషన్ల పర్వానికి తెర పడింది. ఈ నెల 18 నుండి 25వ తేదీ వరకు ఎనిమిది రోజులు పాటు కొనసాగిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియ గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో అఖరి రోజు కావడంతో అత్యధికంగా 11 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆర్వో ఎ.చైత్ర వర్షిణి చెప్పారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ కి చెందిన కొత్తపల్లి భాస్కరరామం రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయగా,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గంధం రాజేశ్వరి, నాలం సూర్యలక్ష్మి నారాయణ రెండవ సెట్టు దాఖలు చేశారు.జనసేన పార్టీ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ తరపున దొడ్డ వెంకటేశ్వర్లు రెండు సెట్లు,దాఖలు చేశారు.కాంగ్రెస్ పార్టీ నుండి ముంద్రు వెంకట శ్రీనివాసు మూడు, నాలుగు సెట్లు దాఖలు చేశారు.కట్టా కృష్ణ భారతీయ చైతన్య పార్టీ తరపున రెండవ సెట్టు దాఖలు చేశారు.జై భారత్ నేషనల్ పార్టీ నుండి పొనగంటి అప్పల సత్యనారాయణ,ఇండియన్ ప్రజాబంధు పార్టీ తరపున మద్దా వెంకటరావు,బహుజన సమాజ పార్టీ నుండి నల్లమిల్లి రవికుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా బత్తుల వందన అంబిక,బత్తుల బాలబ్రహ్మం,బర్రె ఆనంద్ కుమార్ రెండవ సెట్టు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్వో తెలిపారు. తహశీల్దార్ షేక్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా రాజానగరం నియోజకవర్గ అసెంబ్లీ పరిధిలో మొత్తం 32 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు.